

జై కాంగ్రెస్ నినాదంతో మారుమోగిన వర్ధన్నపేట.

6లో

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -149 మంగళవారం 26 ఆగస్టు ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

### ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్




హైదరాబాద్,ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు మిగతాది 2లో...



# సంకటంగా సుంకాలు

అమెరికా 50 శాతం సుంకాలు..

2లో.

- .నేడు పీఎంవోలో కీలక సమావేశం
- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

### మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో

## మహిళలకు స్వయం ఉపాధి



- ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి

అమరావతిఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):

రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు త్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని,2లో...

### సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ

## కట్టుబడి ఉంటుంది



- -జనహిత పాదయాత్రకు జననీరాజనం.
- - ఇల్లందు నుండి వర్ధన్నపేట వరకు భారీ జన సందోహం
- - యాత్ర పొడవునా ప్రజల ఆత్మీయ స్వాగతం
- - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు-సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం.
- - కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ ఓ మీనాక్షి నట రాజన్

3లో.



## రేవ్ పార్టీ భగ్నం

### పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్

హైదరాబాద్,ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త): మరో రేవ్పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెరట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని,అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు-, ముగ్గురు వినియోగదారులు మిగతాది 2లో...

## రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):

కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాలమిగతాది 2లో...

### మోసం చేయడంలో

# ఇద్దరూ ఇద్దరే

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోదీ,రేవంత్
- హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):

దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారుమిగతాది 2లో...



## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

### మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు




2లో.

# మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దరే

(మొదటి పేజి తరువాయి)

.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్ల బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

(మొదటి పేజి తరువాయి)

వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు.

ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

## విపక్షాల తీరును తప్ప పట్టిన అమిత్ షా

### ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు -దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

న్యూఢిల్లీ**ఆగస్టు 25 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**

ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎషు ఆససుష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో



ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

## మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్,**ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి పేజి తరువాయి)

పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు.ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

## చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

అమరావతి**ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** వినాయక చవితి సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు- చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

-----------

# రేవ్ పార్టీ భగ్నం

(మొదటి పేజి తరువాయి)

నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్‌టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టు-బడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ- తహసిల్దార్ గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు- చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు- చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ- ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరెంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.

# సంకటంగా సుంకాలు

## అమెరికా 50 శాతం సుంకాలు..

## .నేడు పీఎంవోలో కీలక సమావేశం

**ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):**

భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)నేడు అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.

అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది."చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది..

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుంది





- -జనహిత పాదయాత్రకు జననీరాజనం.
- - కాంగ్రెస్ చేనుల్లో నూతన ఉత్సాహం
- - ఇల్లందు నుండి వర్ధన్నపేట వరకు భారీ జన సందోహం
- - యాత్ర పొడవునా ప్రజల ఆత్మీయ స్వాగతం
- - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- -సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం.
- -స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలి.
- -దేశంలో ఓటు చోరీ జరిగిందనీ రాహుల్ గాంధీ నిరూపించారు.
- - కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ జ్ మీనాక్షి నట రాజన్



**వర్ధన్నపేట/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** ప్రజల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు.సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జానహి పాదయాత్ర ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో నిర్వహించిన జనహిత పాదయాత్ర వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో అపూర్వ విజయం సాధించింది. జనసంద్రం మధ్య సాగిన ఈ యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర వర్ధన్నపేట కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకుంది. దారి పొడవునా ప్రజలు ముఖ్యంగా మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు యువత కేరింతలతో కళాబృందాల డప్పు వాయిద్యాలు యాత్రకు మరింత ఉత్సాహం అందించాయి. ముదిరాజ్ మున్నూరు కాపు యాదవ గౌడ పద్మశాలి వంటి పలు బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్కు సంఘీభావం తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లపై వారు సంతోషం వ్యక్తం చేశారు పాదయాత్ర అనంతరం వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల తోనే నీళ్లు...

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు....**

20 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రభుత్వం ఎలా ఉంటుందో నిరూపించామని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో రూ. 9వేల కోట్ల రైతుబంధు, రూ. 21 వేలకోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. నియోజకవర్గానికి అభివృద్ధి పథకాలు తీసుకొచ్చామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గతంలో పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, సబ్ కోర్టు నిర్మాణాలకు స్థలం సేకరించడం జరుగుతుందని త్వరలో టెండర్ల ద్వారా ఆ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓటు చోరీ పై ఆధారాలతో నిరూపించారని,దీనిపట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఓట్ చోరీ పై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు

## ఓట్లు అడిగే బిచ్చగాడు బిజెపి వాళ్లు..

**టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.**

కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో భాగంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగే బీజేపీ వాళ్లను బిచ్చగాళ్ళుగా ఆయన అభివర్ణించారు. మతం, కులం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దేవుని పేరుతో ఓట్లు అడగలేదని, ప్రజలకు తెలిసిన పనులను చెప్పి ఓట్లు అడుగుతామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బండి సంజయ్ కి సవాల్ బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎంపీ బండి సంజయ్ కి మహేష్ గౌడ్ సవాల్ విసిరారు కిషన్ రెడ్డి రామ్మోహన్ రావు లాంటి బిజెపి పెద్దలకు భయపడి బండి సంజయ్ బీసీల గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని త్వరలో వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ఆ హామీని నెరవేస్తామని తెలిపారు. మీ రక్తంలో బీసీ రక్తం ఉంటే బీసీ రిజర్వేషన్లపై మాట్లాడు మీకు దమ్ముంటే ప్రధాని మోడీ దగ్గరికి వెళ్లి మాట్లాడు అని బండి సంజయ్ న ఉద్దేశించి అన్నారు. కెసిఆర్ ఆయన కుటుంబం చేసిన అవినీతి అక్రమాలకు కచ్చితంగా శిక్ష అనుభవించక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కూడా జైలుకు వెళ్లక తప్పదని ఆయన అన్నారు.

## తెలంగాణలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం...

**రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్....**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తుందని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు ఉచిత విద్యుత్ ఓబీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని చెప్పారు. దేశంలోనే మెజారిటీగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆమె అన్నారు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని ఆమె తెలిపారు. చివరగా తాను మధ్యప్రదేశ్ నుంచి వచ్చానని భాష తెలియకపోయినా ప్రజల కళ్ళలో ఆనందం చూడడం గర్వంగా ఉందని ఆమె అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమ హక్కుల కోసం పోరాడాలని ఆ హక్కులకు రక్షణ కల్పించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని మీనాక్షి నటరాజన్ తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేసిన పాదయాత్రలు ఆమె ప్రస్తావించారు ప్రతి గ్రామాన్ని ఆయన సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు.

## పోలీసుల ప్రొటెక్షన్ సూపర్..



జనహిత పాదయాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంల్లో పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించారు. వేలా లాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య హాజరైన ప్రముఖులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాదయాత్రను సక్సెస్ చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వర్ధన్నపేట సెంటర్ నలుమూల ఎక్కడి ఎక్కడ సాఫీగా జరిగే విధంగా ఏర్పాటు చేశారు. పోలీసుల విధుల పట్ల వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన అభిమానులు ప్రయాణికులు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట స్థానిక పోలీసులు ఉదయం నుండి సభ జరిగేంతవరకు నిరంతరం శ్రమించి అధికారులు ప్రజాప్రతినితో మమేకమై సభ సక్సెస్ కు తాము నిర్వహించిన విధులు సక్సెస్ కు నాందిగా నిలిచాయి. వర్ధన్నపేట కెసిపి సీఐ ఎస్ఐలు సిబ్బందితో కలిసి చేసిన ప్రయత్నాలు సక్సెస్ కు దారితీసాయి. సోమవారం నిర్వహించిన ఈ సభకు పోలీసుల పాత్ర కీలకంగా నిలిచి కార్యక్రమాన్ని సక్సెస్ చేయడంలో ముందు వరుసల నిలిచారని సభకు హాజరైన వారందరూ చర్చించుకున్నారు.

.....

వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ నుంచి వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ పాదయాత్రకు ముదిరాజ్ మున్నూరు కాపు యాదవ గౌడ పద్మశాలి వంటి వివిధ బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన బీసీ రిజర్వేషన్లపై వారు తమ సంతోషం వ్యక్తం చేస్తూ పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు పాదయాత్ర సందర్భంగా మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్ తదితర నేతలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలపై చేసిన పదునైన విమర్శలు ఆరోపణలు హైలైట్ గా నిలిచాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు కావడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ యాత్రలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.







అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## మదర్ తెరెసా జాతీయ అవార్డు అందుకున్న మేకల పద్మ






**ఖమ్మం/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో వి ఆర్ సి ఫంక్షన్ హాల్ లో మదర్ తెరిసా ఎడ్యుకేషన్ సొసైటీ వారి 17వ వార్షికోత్సవంలో సందర్భంగా మదర్ తెరిసా జాతీయ ప్రేరణ పురస్కారములు భాగంగా నేచర్ యానిమల్ కేర్ సెంటర్ మేకల పద్మా యాదవ్ మదర్ తెరిసా జాతీయ ప్రేరణ అవార్డును ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ దిడ్ల కిషోర్ సతీమణి చేతుల మీదల మదర్ తెరిసా జాతీయ అవార్డును అందుకోవటం జరిగింది ఇంకా ఎన్నో సేవలు చేయాలని ఎడ్యుకేషన్ డాక్టర్ దిడ్ల కిషోర్ మాట్లాడడం జరిగింది నేచర్ యానిమల్ కేర్ సెంటర్ ఫౌండర్ మేకల పద్మ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు

## తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ





**తల్లాడ/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండల బిల్లుపాడు గ్రామంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహదూర్ ఆదేశాల మేరకు నిరుపేదలకు దుప్పట్ల పంపిణి కార్యక్రమం లో జర్నలిస్ట్ వార్త విలేకర్ ,నరపోగు ప్రసాద్, వృద్ధులు వికలాంగులు వితంతువులు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బౌధర్ ఆదేశాల మేరకు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు కార్యక్రమాలు రేగళ్ల శ్రీనివాసరావు ,పాస్టర్ ఇజ్రాయిల్ కృష్ణ మరికొంద పాస్టర్లు పాల్గొన్నారు.

## రైతులకు షరతులు లేకుండా యూరియా ఎరువులను సరఫరా చేయాలి




**తల్లాడ/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** రైతుల పంటలకు రైతు భీమా ను అమలు చేయాలి. సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శ ఓర్స్ రమేష్ రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసరావు మాట్లాడుతూ యూరియా ఎరువులు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో రెట్కతులు దుకాణాలు, సొసైటీ ల వద్ద లైన్లో గంటల కొద్దీ నిలబడాల్సి వస్తుంది.రైతులకు ఇచ్చే యూరియా సరిపోను కాకుండా సిలింగ్ పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని, రెట్కతులు పొలాల్లో పని చేసుకోలేకా, యూరియా కోసం లైన్లో నిలబడలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని వాపోయారు.ప్రభుత్వాలు రైతులకు సరిపడ ఎరువులను ఏంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులు వేసిన పంటలకు రైతు భీమా అమలు చేయాలని కోరారు. రైతు భీమా అమలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అతివృష్టి, అనావృష్టి వాళ్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని వెంటనే రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోరీ నిరహారదీక్ష

**-సంఘీభావం తెలిపిన వొడితల ప్రణవ్.**

**- దేశంలో ఓట్ చోరీ జరిగిందనీ రాహుల్ గాంధీ నిరూపించారు.**

**- ప్రధాన కూడలిలో ఓటు చోరీ నిరసన ద్వారా ప్రజలకు మరింత అవగాహన.**




**హుజురాబాద్/ఆగస్ట్25(జర్నలిస్ట్ వార్త):**కరీంనగర్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓట్ చోరీ నిరహారదీక్షలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓట్ చోరీ పై ఆధారాలతో నిరూపించారని,దీనిపట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాన చౌరస్తాలో ఇలాంటి దీక్షల వల్ల ప్రజలకు ఓట్ చోరీ పై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు వేంసూర్ విద్యార్థి ఎంపిక



**వేంసుర్/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** వేంసూర్ మండల పరిధి లోని అడసర్లపాడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 తరగతి చదువుతున్న కోలా గోపాలకృష్ణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. ఈ పోటీలు మహబూబ్ నగర్ లో ఈ నెల 30,31 తేదీలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలం శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జబ్బురు రాఘవ గోపాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## ఫోటోగ్రఫి డే సందర్భంగా ఫోటో గ్రాపర్ల ఫ్యామిలీల ఆత్మీయ వేడుకలు

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్**





**సత్తుపల్లి/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** ఫోటో అనేది జీవితంలో గత చరిత్ర, తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేస్తుంది అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. ఈరోజు లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన ఫోటోగ్రాఫర్ల ఫ్యామిలీ ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా విచ్చేసి ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు డాగురె చిత్రపటానికి పూలు వేసి , వచ్చిన ప్రతి ఫోటోగ్రాఫర్ ఫ్యామిలీని అభినందించారు. అనంతరం ప్రతి ఫోటోగ్రాఫర్ ఫ్యామిలీకి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. మహిళలకు ఆటపాటలతో పాటు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఎంతో సంతోషంతో మహిళా మహారాణులందరూ ఎంతో ఉత్సహంగా పాల్గొని ఆటలు ఆడటం జరిగింది.గెలిచిన వారికి బహుమతులను కమిటీ ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం, కల్లూరు మండలం, వేంసూర్ మండలం సీనియర్ ఫోటోగ్రాఫర్ లందరూ ఫ్యామిలీతో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పాషా, రాంబాబు, మూర్తి, జిల్లా సభ్యులు వెంకటేష్ కనకారావు, రఘు, రాష్ట్ర నాయకులు అశోక్ మరియు రెయిన్బో కలర్ ల్యాబ్ అధినేత రమేష్, విజయవాడ ఫోటో గూడ్స్ అధినేత మూర్తి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కార్యదర్శి మల్లికంటి రాము సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు వారి ఫ్యామిలీ మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల విలపన






**హనుమకొండ బ్యూరో/ ధర్మసాగర్,ఆగస్టు25 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహకార సంఘాల ఎదుట రైతులు ఉదయం నుంచి క్యూలలో నిలబడి ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, స్టాంపులు సమర్పించినప్పటికీ ఎరువు అందక ఆవేదన చెందుతున్నారు.పంటల పెరుగుదల దశలో యూరియా అందకపోతే పంటలు ఎండిపోతాయేమోనని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఓటు వేయించే సమయంలో గుర్తొచ్చే ప్రభుత్వం, ఇప్పుడు రైతు పంటను కాపాడాల్సిన సమయంలో కనిపించడం లేదు” అంటూ విమర్శిస్తున్నారు.అధికారులు సరఫరా లోపాలపై మౌనంగా ఉండటంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే ధర్మసాగర్ మండల రైతులకు యూరియా అందించాలని మండల రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## మాదిరి ఎన్నికలతో ప్రజాస్వామ్య పాఠం







**హనుమకొండ బ్యూరో/ ఆగస్టు 25ధర్మసాగర్,(జర్నలిస్ట్ వార్త)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానంపై అవగాహన కల్పించేందుకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల సోషల్ సైన్సెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ దాఖలు, తిరస్కరణ, ఓటర్ల నమోదు, గుర్తింపు కార్డుల జారీ, బ్యాలెట్ పేపర్ తయారీ, సీక్రెట్ బ్యాలెట్, ఓట్ల లెక్కింపు, విజేతలకు ధృవపత్రాల ప్రదానం వంటి దశలను విద్యార్థులకు ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ధర్మప్రకాశ్ మాట్లాడుతూ, “మాదిరి ఎన్నికలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయి” అన్నారు.ఎన్నికల ఫలితాలను ప్రకటించగా రామ్ చరణ్ స్కూల్ పీపుల్స్ లీడర్‌గా, మధుప్రియ డిప్యూటీ స్కూల్ పీపుల్స్ లీడర్‌గా ఎన్నికయ్యారు. లాస్య, మనోజ్, భాను స్కూల్ క్యాబినెట్ సభ్యులుగా ఎంపికయ్యారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై బీజేపీ పోరుబాట



**హనుమకొండ బ్యూరో 25/ధర్మసాగర్ ( జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల తహసీల్దార్ సదానందం సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. విజయరామారావు మాట్లాడుతూ, “ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేస్తోంది” అన్నారు.
రైతులకు సన్న వడ్ల బోనస్ తక్షణం విడుదల చేయాలని, యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల ఖాతాల్లో వెంటనే రూ.2500 జమ చేయాలని కోరారు. వృద్ధులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 పెన్షన్ వాగ్దానం అమలు చేయాలని, కళ్యాణలక్ష్మి–షాదీముబారక్ పథకాలతో పాటు తులం బంగారం ఇచ్చి పేద కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ మాట్లాడుతూ, “వినతిపత్రంలోని విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తాం” అన్నారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగవెల్లి యుగంధర్, పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి, గాజుల సంపత్, దుస్స రాములు, పెసరు వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు శివప్రసాద్ రెడ్డి, సాయం సందీప్, నాయకులు అనిరుధ్ కౌండిన్య, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలతో ప్రజలు 53 దరఖాస్తులు అందచేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందచేసిన వినతులను పారదర్శకంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించి నివేదిక అందచే యాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రజావాణిలో వచ్చిన 53 దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీతోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచిందా...?

## -మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము -కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలి

### -కాంగ్రెస్ చేపట్టింది జనహిత పాద యాత్ర కాదు... జన ద్రోహ పాద యాత్ర -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**హుజురాబాద్/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** ఓట్ చోరీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా .? బిజెపి ఓట్ చోరీ చేసి తెలంగాణలో 8 ఎంపీ సీట్లు గెలిచిందని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలని , ఆయన దేడ్ దిమాక్ తో మాట్లాడుతున్నారని , మహేష్ కుమార్ గౌడ్ బిజెపిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున హుజరాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాలో నిన్నటి రోజున చేసింది జన హిత పాద యాత్ర కాదని , అది జన ద్రోహ పాద యాత్ర అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తుందని , ఈ 20 నెలల్లో కరీంనగర్ జిల్లాకు చేసిన అభివృద్ధి గురించి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడకుండా భారతీయ జనతా పార్టీపై , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేశారని ఆయన మండిపడ్డారు. నాడు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.. కాంగ్రెస్ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలు , 420 హామీలు ఏమయ్యాయో చెప్పకుండా .. ఆ విషయంలో నోరు మెదపకుండా , ప్రజల దృష్టిని మరల్చడానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పనికిమాలిన రాజకీయాలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు . అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఉద్ధరించింది ఏమీ లేదని , తెలంగాణ ప్రజానీకానికి చేసిన మేలు..? గురించి చెప్పుకునే దమ్ము లేక, కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక అనవసర రాజకీయాలతో కాంగ్రెస్ ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ పార్లమెంట్ ప్రజలను మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను అవమానించినట్లేనన్నారు. ఈ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్ అని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రివర్యులుగా పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఘనత బండి సంజయ్ కి దక్కుతుందన్నారు. వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బండి సంజయ్ కుమార్ పై పార్లమెంట్ ప్రజలు పూర్తి విశ్వాసం ఉంచారని , అందుకే రెండోసారి ఆయనను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో



ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఏనాడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ గౌడ్ ను దీనికి సమాధానం చెప్పాలని , దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా?తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. . మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ కుమార్ గౌడ్ కు రాజకీయ పరిణతి లేదని , అందుకే నిజామాబాద్ ప్రజలు ఆయనను దగ్గరికి కూడా రానీయలేదని, కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించారని తెలిపారు. . మహేష్ కుమార్ గౌడ్ జీవితంలో ఎప్పుడైనా గెలిచినరా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయారని, . ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయారన్నారు. . నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన చరిత్ర మహేష్ కుమార్ గౌడ్ కు ఉందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని , బిజెపి గురించి మాట్లాడే నైతిక అర్హత ఆయనకు లేదని , అలాగే కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు గారు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బింగి కరుణాకర్,పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, యాళ్ళ సంజీవ రెడ్డి, కాశెట్టి కుమార్, గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు గుర్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో ఎన్సిసి క్యాడేట్స్ ఎంపిక

### డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్






**నర్సంపేట/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో 2025-2026 సంవత్సరానికి గాను సెలక్షన్ నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎన్సిసి క్యాడేట్స్ గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, ఎన్సీసీ ఆఫీసర్ డా. రాజీరు ఆధ్వర్యంలో ఎన్సిసి ఉన్నత స్థాయికి వెళ్తుందనీ, విద్యార్థులలో క్రమశిక్షణ, యూనిటీ, పోటీ తత్వాన్ని పెంచి మంచి లక్షణాలు పెంపొందేలా ఎన్సీసీ కృషి చేస్తుందని అందుకే పోటీ కూడా భారీగా ఉందని అందుకే 20 ఖాళీలకు దాదాపు 80 మంది విద్యార్థులు పోటీపడ్డారని తెలియజేశారు. సెలక్షన్ కోసం వచ్చిన ఆర్మీ ఆఫీసర్లు శేష్ నారాయణ్, దిలీప్ పటేల్ విద్యార్థులచేత రన్నింగ్, ఎత్తు, బరువు, పుష్యప్, మెడికల్ ఎగ్జామ్స్ నిర్వహించి రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి భవిష్యత్తులో ఉన్నత విద్యలో ఉద్యోగ అవకాశాలలో ఈ ఎన్సిసి సర్టిఫికెట్ ఎంత ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ రాజీరు, శ్రీమతి రజిత, డాక్టర్ రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, పీడీ రమేష్ , మాధవి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడికి నివాళులర్పించిన ,వాసిరెడ్డి కేతినేని,

**ఖమ్మం/ఆగస్టు25(జర్నలిస్టు వార్త):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ మజీద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు, వారి భౌతిక కాయాన్ని ఖమ్మం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కేతినేని హరీష్ చంద్ర సందర్శించి తెలుగుదేశం పార్టీ తరఫున ఘన నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేందర్ చింతనిప్పు నాగేశ్వరరావు , బానోత్ శ్రీను , దామల శివ , బోడెపుడి రవి , మద్దినేని శ్రీనివాస్ , నారపోగు ప్రసాద్ బాబు ,తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



## రేషన్ డీలర్ కమిషన్ డబ్బులను విడుదల చేయాలి

### - తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన చేసిన రేషన్ డీలర్లు.

**రాయపర్తి/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాయపర్తి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సభ్యులు ఐదు నెలల కమిషన్ డబ్బులు విడుదల చేయాలంటూ సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ డీలర్లకు 140 రూపాయల నుండి 300 రూపాయల కమిషన్ ఇస్తానన్న ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు కమిషన్ పెంపు చేయలేదు. దీంతో పాటు రేషన్ డీలర్లకు గౌరవ వేతనంగా 5000 రూపాయలను చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు హామీని నెరవేర్చలేదని తెలియజేశారు. గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లు కమిషన్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కమిషన్ డబ్బులను విడుదల



చేసి డీలర్లను ఆదుకోవాలని కోరుతున్నారు. రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కమిషన్ డబ్బులను విడుదల చేయాలని లేనియెడల వచ్చేనెల సెప్టెంబర్ 5వ తారీఖున ఒకరోజు తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం పిలుపుమేరకు బంద్ పాటించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తాటికాయల భాస్కర్ ఉపాధ్యక్షులు నాగపూరి యశోద సోమయ్య,సహాయ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, కోశాధికారి గుగులోత్ లింగ్యానాయక్, , గడ్డం యాకాంతం, మత్తగజం పంచాక్షరి,వంగాల నరసయ్య కుక్కడం ప్రభాకర్, అనిల్ కుమార్, లక్ష్మి, డెక్క రాజశేఖర్, కిరణ్, మునావత్ రవి, బి వెంకన్న,వశపాక యాకయ్య, అంజయ్య, వినయ్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతులు యూరియా కొరత తీర్చాలి అంటూ బిఆర్ఎస్ పార్టీ నిరసనలు





**భద్రాద్రి కొత్తగూడెం/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ పినపాక ఎంఎల్ఏ రేగ కాంతారావు పిలుపు మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు సూచనల మేరకు తెలంగాణ రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట,దమ్మపేట,ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి,చంద్రుగొండ మండల కేంద్రాల్లో నిరసన తెలిపి వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రాలను అందజేసిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## గర్భిణీ-బాలింతలకు మెరుగైన వైద్యం అందించాలి

### -జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 25(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. సోమవారం కలెక్టర్ హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల వివరాలు అధికారుల వద్ద తెలుసుకున్నారు. లేబర్ రూమ్‌ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా డ్యూటీలు ఎలా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసుల నిర్వహణ, డెలివరీ తర్వాత డిశ్చార్జ్ విధానం, సెజేరియన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసులపై ట్రీట్మెంట్ గురించి వైద్యులను ఆరా తీశారు. ఎక్స్‌రే యూనిట్, వార్డులను కూడా పరిశీలించారు. ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ%ొ% "హై రిస్క్ కేసులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలి. పౌష్టికాహారం ప్రాముఖ్యతపై వైద్యులు




సూచనలు చేయాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## శివలింగ నందీశ్వరుని ప్రతిష్టాపనకు దాతలు నగదు అందుచేత

**గణపురం/ఆగస్టు25(జర్నలస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రానున్న కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ ప్రతిష్టాపన పూజా కార్యక్రమానికి విశాఖపట్నంలో నివాసం ఉంటున్న గణపురం వాస్తవ్యులు తాళ్లపల్లి కిరణ్ మై. రాజన్న. దంపతులు 1,50,000 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ గారికి అందజేయడం జరిగింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అని తెలిపారు



## మట్టి వినాయకులను పూజిద్దాం

**- కలెక్టర్ స్నేహ శబరీష్**

**కాలుష్య నియంత్రణ మండలి పోస్టర్ల ఆవిష్కరణ**

**మట్టి గణపతుల పంపిణీ ప్రారంభం**



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 25 (జర్నలిస్ట్ వార్త):** వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. కృత్రిమ రంగులు, రసాయనాలతో తయారు చేసే విగ్రహాలు చెరువులు, జలవనరులను కలుషితం చేస్తాయని ఆయన అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతులను పూజిద్దాం %-% పర్యావరణాన్ని కాపాడుకుందాం" పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అధికారులు కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతీ జిల్లాకు 2000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. ప్రజలంతా మట్టి వినాయకులను ప్రతిష్టించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ కేటాయింపులో

# ఇందిరమ్మ కమిటీ సభ్యులు విఫలం

**మాజీమంత్రి గుండె విజయరామారావు**






**వేలేరు/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వేలేరు మండలంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన వారికి కెటాయించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీమంత్రి గుండె విజయరామారావు అన్నారు. సోమవారం వేలేరు మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్ కోమికి బిజెపి వేలేరు మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ ఆధ్వర్యంలో మాజీమంత్రి గుండె విజయరామారావు ముఖ్యఅథిధిగా హాజరై వినతి పత్రం సమర్పించారు. ఈసంధర్భంగా విజయరామారావు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన అర్హులకే చెందాలనే ఉద్దేశంతోనే ప్రవేషపెట్టడం జరిగింది కానీకేవలం కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు తమకు అనుకూలమైనవారికి మాత్రమే కెటాయించారని, అలాగే కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సరఫరాచేయడం జరుగుతోంది అదిసకాలంలో అందించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమవడమే కాకుండా దేవాదుల ప్రాజెక్టులోని పిల్ల కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించి ఆడుకోవాలని అలాగే వర్షాకాలం సందర్బంగా సీజనల్ వ్యాదులు ప్రభలు తున్న తరుణంలో అనారోగ్యానికి గురైన వారికి సకాలంలో చికిత్స అందించాలని అలాగే రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలను గుర్తించి అర్హులైన వారికి మాత్రమే కెటాయించాలని కోరారు. కార్యక్రమంలో వేలేరు మండల బిజెపి అధ్యక్షుడు కాట్రేవుల రాజయాదవ్, కీర్తి సురేష్, రుద్రోజు రాజు, మారుపాక కోటి, కూరపాటి శ్రీనివాన్, మరావత్ రాజు, కనకాచారి, కత్తి ప్రశాంత్, నీలం సాంబరాజు, మాలోతు అంజన్న, సార సతీష్ సుంచు రవి, కంకణాల అనిల్, శ్రీకాంత్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# జై కాంగ్రెస్ నినాదంతో

# మారుమోగిన వర్ధన్నపేట.



**ప్రజా నాయకుడు రేవంత్**

**బిజెపి,టిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టాలి**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలి**

**క్రమశిక్షణకు మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

**కాంగ్రెస్ పార్టీ కంచుకోట వర్ధన్నపేట**

**వర్ధన్నపేట రాష్ట్రానికి ఆదర్శంగా మారాలి**

**అభివృద్ధి చెసి వర్ధన్నపేట ప్రజల ఋణం తీర్చుకొంటా**

**జనహి పాదయాత్ర సక్సస్...**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట/ఆగస్టు25(జర్నలిస్ట్ వార్త):**
జై కాంగ్రెస్ నినాదంతో వర్ధన్నపేట మారుమోగింది. జనహిత పాదయాత్రలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం మొత్తం కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతూ కాంగ్రెస్ జిందాబాద్ అనే నినాదం వర్తించారు. కళాకారుల ఆటపాటలతో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. మీనాక్షి నటరాజ్ మహేష్ గౌడ్ తదితరు నాయకులు కార్యకర్తలతో కలిపి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేటలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయం లో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు నాయకులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిందాబాద్, ఎమ్మెల్యే నాగరాజు నాయకత్వం జిందాబాద్ అంటూ ఒరేతించారు. బిజెపి, బీఆర్ఎస్ చీకటి మిత్రులని ఎద్దేవ చేశారు.

యూరియా విషయంలో రైతులను ఉసిగొలుపుతున్నారని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ రైతులను అంచనా వేయలేదని క్షమాపణ చెప్పామని పైన చెబుతూ కింద రైతులను కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చూపే ప్రయత్నం చూస్తున్నారన్నారు. రైతులను మోసం చేసే పార్టీ ల మాయమాటలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కళ్ళ ముందుఉందన్నారు. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మతతత్వ పార్టీని గ్రామ పొలిమర్లకు కూడా రాని వద్దని వారిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల క్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు రేవంత్ సర్కార్ చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ పై వ్యతిరేకమైన వాక్యాలు చేయడం సరికాదన్నారు. ఖబర్దార్ టిఆర్ఎస్, బి జె పి నాయకులారా మా కార్యకర్తలను, మా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే తరిమి తరిమి కొట్టాల్సి వస్తుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్రం మొత్తంలో అభివృద్ధి చెందింది కల్వకుంట్ల కుటుంబం ఒకటే అన్నారు. ప్రజల దగ్గర నుంచి దోచుకున్న డబ్బుతో సోషల్ మీడియా మీడియాలో దుష్ప్రచారాలు చెయ్యడమే పబికట్టు కుంట్లు తెలిపారు. దుబాయ్ లాంటి దేశాల కు వెళ్లి అక్కడి నుండి మీడియా ద్వారా దాడులు చూపిస్తున్నారని గుర్తు చేశారు. గత పది ఏళ్ల నుండి గ్రామాలలో నాయకుడు లేకుండా ఇబ్బంది పడ్డరాణి, ఇప్పుడు మంచి లీడర్ మంచి నాయకత్వం వచ్చిందని రేవంతన్న సర్కార్లో మంచి నాయకత్వం తో ముందుకు నడుస్తుంది అన్నారు క్రమశిక్షణతో కూడిన, నాయకత్వ లక్షణాలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు వచ్చాయన్నారు. లీడర్ ప్రజలలో ఉంటాడు.. బాస్ ఎప్పుడు ఫామ్ హౌస్ లో పండుకుంటారని ఏడదేవా చేశారు. మా లీడర్ రేవంతన్న నిత్యం ప్రజలలో ఉంటాడని తెలియజేశారు. రేవంత్ అంటే ప్రజల మనిషిని ఆయన నాయకత్వంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్లో ఎంపీటీసీ, సర్పంచ్, ఏం పి పి,

జడ్పిటిసి లను గెలిపించుకొనే బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి కంచుకోటా వర్ధన్నపేట అన్నారు. ఈ స్థానిక ఎన్నికల్లో అన్ని స్టానాలను కైవసం చేసుకొని గెలిపిస్తామని మహేష్ గౌడ్ కి హామీ ఇచ్చారు. అభివృద్ధి చెసి వర్ధన్నపేట ప్రజల ఋణం తీర్చు కుంటానని హామీ ఇచ్చారు. ఖమ్మం వరంగల్ రహదారి కాంగ్రెస్ పార్టీ, ప్లెక్సీలతో, పార్టీ జెండాలతో మునిగి పోయింది, అభి మానును కాంగ్రెస్ పార్టీ పై వున్నా ప్రేమ ను అభి మానని ఈవిదంగా చాట్టుకొన్నారు.నాయకత్వంల్లో కొత్త పాత తేడాలేకుండ అందరిని కలుపు కుపోతానని, వర్ధన్నపేట నియోజకవర్గని పార్టీ లకు అతీయుతంగా అభివృద్ధి చెసి వారి ఋణం తీర్చుకొంటానన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు త్వరలోనే మంచిరోజులు వస్తాయని హామీ ఇచ్చారు. జనహిత పాదయాత్ర కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఉదయం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తిరుపై, సంక్షేమ పథకాలపై అవగాహనా చేశారు. వారితో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అబ్బిడి రాజి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, ఐనవోలు టెంపుల్ చేర్మెన్ ప్రభాకర్, మార్కెట్ చేర్మెన్ నరకుడు వెంకన్న, వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి, మడికొండ, హసన్ పర్తి, ఏనుమాములు, మడికొండ కిలా వరంగల్ మండలం నాయకులు ఉదయం నుండి వారి వెంటనే ఉంటూ సభ సక్సస్ చేశారు. గ్రామాలనుండి వంద లదిగా కార్యకర్తలు అభి మానులు హాజరై నారు.



